తీవ్ర భారమైన ఆస్తిపన్ను

- నూతన లెక్కింపు విధానం సహేతుకంగా మార్పు చేయాలి
- చెత్త పన్ను రద్దు చేయాలి
- శ్రీకాకుళం టాక్స్ పేయర్స్ అసోసియేషన్ డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఇప్పటికే తీవ్ర భారమైన ఆస్తిపన్ను నూతన లెక్కింపు విధానాన్ని రద్దు చేసి సహేతుక విధానం అమలు చేయాలని, చెత్త పన్ను రద్దు చేయాలని శ్రీకాకుళం టాక్స్ పేయర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శనివారం స్థానిక ఆవోపా కళ్యాణ మండపం లో జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తమ్మన భాస్కర్, మణికొండ ఆదినారాయణ మూర్తిలు మాట్లాడుతూ, ఆస్తిపన్ను పారిశుధ్యం, డ్రైనేజ్, మంచినీరు, లైటింగ్ నిర్వహణ, లైబ్రరీ సెస్ అంశాలతో కూడి ఉంటుం దని, అందుచేత చెత్త పన్ను మరల వసూలు చేయడం డబుల్ టాక్సేషన్ అవుతుందని, ఇదిసరి కాదన్నారు. కాబట్టి చెత్త పన్ను రద్దు చేయాలని, ఆస్తిపన్నుతో కలసి వసూలు చేసే విధంగా డిమాండ్ నోటీసులో కలిపే ప్రతిపాదన విరమించా లన్నారు. మౌలిక సదుపాయాల కల్పన భాధ్యత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలదేని, ఇందుకోసం, కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నులలో స్థానిక సంస్థలకు వాటా ఇవ్వాలన్నది 73,74 రాజ్యాంగ సవరణల స్ఫూర్తిఅని, అంతే కాని స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించాలని చెప్పడం సరికాద న్నారు. ఇప్పటికే అసోసి యేషన్ ఆధ్వర్యంలో, ఈ భారాలకు వ్యతిరేకంగా, వేలాది సంతకాలు సేకరించి అధికారులకు అందజేయడం జరిగిం దని, అనేకమంది వ్యక్తిగతంగా లేఖలు పంపార న్నారు. వందలాదిమంది కార్డులు పోస్ట్ చేసారని సచివాలయాలు, మునిసిపల్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి, మంత్రికి వినతిపత్రం ఇచ్చామని, ఇన్ని విధాలుగా నిరసన తెలిపినప్పటికీ, స్పందన లేకపోవడం విచారకర మన్నారు. ఇప్పటికే, పెరుగుతున్న నిత్యావసర ధరల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కౌన్సిల్‌లో చర్చించి పన్ను చెల్లింపుదార్లకు ఆమోదయోగ్య మైన నిర్ణయం చేయాలని, చెత్త పన్ను రద్దు చేయాలని లేనిచో భవిష్యత్తులో పన్నుచెల్లింపు దార్ల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తుందని తెలియజేశారు.

జాతీయ మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షునిగా రమేష్

విశాలాంధ్ర-పాతపట్నం : మండలానికి చెందిన కే రమేష్ నాయుడు జాతీయ మానవ హక్కుల సంఘం అవినీతి నిరోధక శాఖ విద్య విభాగానికి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల సంఘం అవినీతి నిరోధక శాఖ ఉపాధ్యక్షులైన కే.రమేష్ నాయుడు మాట్లాడుతూ తనకిచ్చిన ఈ పదవికి న్యాయం చేకూరుస్తానని అవినీతి, అన్యాయం, అధర్మం, మానవ హక్కుల ఉల్లంఘన తన దృష్టికి వస్తే తక్షణం న్యాయ విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేకూర్చే వరకు అవిరాల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-అరసవల్లి : నగరంలో గల ఎస్ఆర్ దాసరి క్రాంతి భవనంలో శనివారం జై భారత్ ఎస్సీ, ఎస్టీ, బీసీలు పోరాట సంస్థల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు చలో విజయవాడ సామాజిక, విప్లవ రణభేరి కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణను సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలు ద్వారా హక్కులను సాధించుకోవచ్చని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, సాధికారిత, కుల నిర్మూలన కోసం తీవ్రంగా కొన్ని దశాబ్దాలుగా కృషి చేస్తున్న సంస్థ జై భారత్ అని, ఏకార్యక్రమం చేపట్టినా అది దేశభక్తి యుత సామాజిక, మానవత్వం, మత సామరస్యంపై నిరంతరం విప్లవ పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ జై భారత్ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో జై భారత్ సభ్యులు జి.వి.నాగభూషణరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, గంగు శ్రీనివాసరావు, కొల్లి దుర్గారావు, ప్రసాదరావులు పాల్గొన్నారు.

10న డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీలో ఉద్యోగాలకు ఎంపికలు

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని డాక్టర్ రెడ్డిస్ లేబరేటరీలు ఉద్యోగాలకు ఈనెల 10న శ్రీకాకుళం నగరంలోని నెహ్రూ యువ కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో (ఏపీఎస్ ఆర్టీసీ) ఆవరణలో ఏపీఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి సాయి శ్రీనివాస్ తెలిపారు. బిఎస్సి, ఎంఎస్‌సి కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ కోర్సుల్లో 2022లో ఉత్తీర్ణులై 10వ తరగతి నుంచి డిగ్రీ 60 శాతం మార్కులు ఉన్న అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకుని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. బీఎస్సీ అర్హతతో ఎంపికైన వారికి 2.1 లక్షల రూపాయలు, ఎంఎస్సీ వారికి 2.6 లక్షల రూపాయలు, వార్షిక వేతనం ఇస్తారన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 83176 52552, 63010 45132కు సంప్రదించాలన్నారు.

ఈనెల 14 నుంచి మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార భేరి

జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 14 నుండి ప్రచార బేరి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి , సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సైకిల్ యాత్రలు, పాదయాత్రలు, సభలు సమావేశాలు, ఇంటింట కరపత్రాల ద్వారా మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తామన్నారు. దేశాన్ని, వనరులను దోచుకుంటున్న మోడీ, షా, అదానీ ద్వయం మోదాని దోపిడి పైన, కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 అంబేద్కర్ జయంతి రోజు నుండి రాజకీయ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. మోదానీ త్రయం చేస్తున్న దోపిడీ, దుర్మార్గాలు, ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేయడం, ప్రజల ఆస్తులు, సహజ వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టడంపై వివరించేందుకు ప్రచారం చేస్తామన్నారు. సీపీఐ, సీపీఎం ఉమ్మడిగా రాజకీయ ప్రచార భేరి నిర్వహిస్తున్నామని వారన్నారు. దీనిలో భాగంగా పాదయాత్రలు, సభలు నిర్వహించడంతోపాటు వార్డుల్లో, గ్రామాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు కేంద్రం మోపుతున్న బారాలను వివరిస్తామని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటులో ప్రజాస్వామ్యం గొంతు నొక్కి బావ ప్రకటన స్వేచ్ఛను అణిచివేస్తున్నారని వారన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి చిన్న కేసులో రెండు సంవత్సరాల శిక్ష పడితే దాన్ని అడ్డుపెట్టుకొని అతని సభ్యత్వాన్ని రద్దుచేసి ప్రతిపక్షాలపై బెదిరింపు చర్యలకు దిగారని వారు విమర్శించారు. మోదానీ ఆక్రమాలపై పార్లమెంటులో చర్చ జరుగుతుందని, అయినా లక్ష కోట్లు కుంభకోణంపై ప్రధాన మోడీ నోరెత్తడం లేదని తెలిపారు. అన్నీ ప్రతిపక్ష పార్టీలు ఆదానీ అవినీతిపై చర్చకు పట్టుబడుతున్నా ప్రధాని ఇప్పటివరకు నోరెత్తకపోవడం అంటే దేశానికి ఏ సందేశం ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. అవినీతిలో భాగం లేదని గాని, తమకు సంబంధం లేదని చెప్పలేకపోతున్నారని వారు విమర్శించారు. బిజెపి మతోన్మాదంపై వైసీపీ, టిడిపి, జనసేన నాయకులు నోరెత్తడం లేదని, మోడీని చూసి భయపడుతున్నారా అని వారు ప్రశ్నించారు. అవినీతిపై అన్ని ప్రతిపక్షాలు పార్లమెంటులో పోరాడుతుంటే వైసీపీ, టిడిపి ఎంపీలు చేతులు కట్టుకొని కూర్చున్నారని ఇది రాష్ట్రానికి అవమానమని వారన్నారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ. కృష్ణ మూర్తి, సీపీఎం నాయకులు కె నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మొదలైన రాజకీయ వేడి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: రాష్ట్రంలో రాజకీయ వేడి మొదలైంది. శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యంగా ఆముదాలవలస నియోజకవర్గంలో రోజు వర్షాలు పడుతున్న...! రాజకీయ పార్టీ కార్యకర్తల్లో మాత్రం వేడి తగ్గడం లేదు. ఎవరికి వారు తమ పార్టీ గొప్పదని, తమ నాయకుడే గొప్పవాడని, మేం అధికారంలో ఉంటేనే నిరుపేదలకు మేలు జరుగుతుందని జోరుగా ప్రచారాలు సాగిస్తున్నారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్మోహన్ రాష్ట్రాన్ని ఆర్థిక మాంద్యం దిశగా తీసుకెళ్తున్నారని తెలుగుదేశం, జనసేన వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. వైసీపీ మాత్రం 'తగ్గేదేలే' అన్నంతగా నాలుగేళ్ల రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు చేయనంత అభివృద్ధి చేశామని, ప్రతి కుటుంబానికి ఏదో ఒక రకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పుకుపోతున్నారు. బిజెపి చాప కింద నీరుల వ్యాపారిస్తుంది. కర్ర విరగదు పాము చావదు అన్న విధంగా వారి రాజకీయ శైలి కొనసాగుతుంది. జోరు మీద కుర్రాళ్ళతో గేరు మారుస్తాము అంటున్నారు జనసేన కార్యకర్తలు. ఎలక్షన్లకు ఇంకా ఏడాది సమయం ఉన్నా పాలక మరియు ప్రతిపక్ష నాయకులలో దుర్భరమైన ఆందోళన కనబడుతుంది. ఇప్పటి నుండే లక్షలు ఖర్చు పెట్టుకుంటూ ప్రచారాలు ఎందుకు? అంటున్నారు మేధావులు. ఇంత కష్టపడి ప్రచారాలు చేస్తున్నది ప్రజల కోసమేనా? ఈ ప్రచారాలకు అయ్యే ఖర్చు రేపు ఎవరి పైన భారము పడనుంది? సామాన్యుల పైన కదా? ప్రతి విద్యావంతుడు ఆలోచన చేయవలసి ఉంది.

మూల్యాంకనం ధరల పట్ల హర్షం

విశాలాంధ్ర-మందస: ఇంటర్మీడియట్ మరియు జవాబు పత్రాల మూల్యాంకనం ధరలను సవరిస్తూ ఇంటర్ విద్యామండలి జారీ చేసిన ఆదేశాల పట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం సలహాదారులు చింతాడ శరత్‌బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం మండలం హరిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా మండలి జారీ చేసిన ఆదేశాల వెనుక గత రెండు సంవత్సరాలుగా జిజెఎల్ఎ రాష్ట్ర అధ్యక్షులు వి.రవి కృషి ఎంతో ఉందని, అంతనికి జూనియర్ కళాశాల అధ్యాపకుల తరుపున దన్యావాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ కమిషనర్ ఎం.వి.శేషగిరిబాబును అభినందించారు. సవరణ జీవో వలన చీఫ్ ఎగ్జామినర్‌కు 800 రూపాయలు, సహాయ ఎగ్జామినర్‌కు పేపర్‌కు 23.66 రూపాయలు, సి.ఎస్.కె.ఐ 352లరూపాయలు, డిపార్టుమెంటల్ అధికారి మరియు స్క్వేర్ నెంబరు 313 రూపాయలు సవరించిన రేట్లు ఉన్నాయని తెలిపారు. సమావేశంలో బాడ వెంకటమోహన్ ఉన్నారు.

అశ్లీలతను పెంచుతున్న యాప్స్‌ను నిషేధించాలి

- సైబర్ నేరాలకు కేంద్రంగా మారిన ఆన్లైన్ యాప్స్
- ఏప్రిల్ 10న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి
- ఏఐవైఎఫ్ నాయకులు యుగంధర్, శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : సాంకేతికపరంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొంతమంది మోసగాళ్ల వల్ల ఆన్లైన్ డేటింగ్, లివింగ్ ఫ్రెండ్‌షిప్ యాప్‌ల ద్వారా యువతను ఆకర్షించి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని వీటి పైన ప్రత్యేకంగా చట్టాలు ఏర్పాటుచేసి నిషేధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్ అర్ దాసరి క్రాంతిభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫేస్‌బుక్, ట్విట్టర్, సోషల్ మీడియాలో ప్రధానంగా అశ్లీలతను పెంచే వీడియోలు, డేటింగ్ యాప్‌ల ద్వారా అమాయక యువతను టార్గెట్‌చేసి నగ్న వీడియోలు పేరుతో బెదిరిస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. మీరు డబ్బులు ఇవ్వలేని పక్షంలో మీ ఫ్రెండ్స్‌కి వీడియోలు పంపుతామని బెదిరింపులకు పాల్పడటంతో రాష్ట్రంలో అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రముఖ బ్యాంకుల పేరుతో నకిలీ లింకులు పంపి మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎంట్రీ చేయాలని ఓటీపీ చెప్పడంతో తమ అకౌంట్లో ఉన్న నగదు మొత్తం సైబర్ నేరగాళ్లు ఖాళీ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సైబర్ నేరాలకు అడ్డాగా ఆన్లైన్ యాప్స్ ఉన్నాయని వీటిపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా నియంత్రణ చేసే దిశగా చట్టాలు తీసుకురావాలని కోరారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీన నిరసన కార్యక్రమాలతోపాటు ప్రజలను చైతన్యం చేసేందుకు సమావేశాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ రవి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : జాతీయస్థాయిలో ఐఐటి, ఎన్ఐటీ సంస్థల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్ రెండో విడత ఆన్లైన్ పరీక్షలు సాగుతున్నాయి. రెండో రోజు శనివారం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో 200కి 193 మంది. శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో 160కి 156 మంది విద్యార్థులు హాజర య్యారు. రెండు కేంద్రాల్లో కలిసి 360 కి 349 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలు ఈనెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి.

బాధితులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి : జెడ్పీటీసీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : వారం రోజులు క్రితం దండుగోపాలపురం గ్రామంలో టీడీపీ కార్యకర్తలు అర్థ రాత్రి జగనన్న ఇళ్ళను కూల్చావేయడం జరిగిందని బాధితులకు వెంటనే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి జాయింట్ కలెక్టర్, హౌసింగ్ పి.డి,, కోరారు. శనివారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో కోరినట్లు తెలిపారు.. అలాగే వంశధార చిన్న కాలువలు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరు చేయాలని, కోరినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, మత్యశాఖ, పాడి పరిశ్రమ మాత్యులు డా. సీదిరి అప్పలరాజు లు, పీడీ, సంబందించిన అధికారులకు తెలియచేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారని తెలిపారు. .అలాగే సంతబొమ్మాళి మండలం లో పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని జడ్పీ ఛైర్పర్సన్ పిరియ విజయకి,, జడ్పీ సీఈఓ కి చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు.

సుస్థిర పాలనతోనే ప్రజల్లో నమ్మకం : ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి : రాష్ట్రంలో దళారీ వ్యవస్థ లేకుండా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుస్థిర పాలన అందిస్తుండంతో ప్రజల్లో నమ్మకం పెరిగిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని లండారిపుట్టుగ పంచాయతీ కొత్తపుట్టుగ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్‌తో పాటు వైసిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జగనన్న పాలనలో మీకు,మీ కుటుంబానికి మంచి జరిగిందా, సంక్షేమ పథకాలు మీ ఖాతాల్లో నేరుగా వేయాలా లేక వాలంటీర్లు ద్వారా చేతికి అందించడం బాగుందా సంక్షేమ అభివృద్ధి పథకాలు భవిష్యత్తులో కొన సాగించాలని వద్ద అంటూ లబ్ధిదారులు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ సిపి నాయకులు ఇప్పిలి కృష్ణారావు,దువ్వు కృష్ణారెడ్డి,గృహ సారధులు, సచివాలయ కన్వీనర్స్, వైయస్సార్సీపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన కవిటిలో మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీ పూడి నీలాచలం, వైసీపీ నాయకులు వైయస్ రమణ, జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

జగతిలో... జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా జగతి పంచాయతీ చిన్న మెలియాపుట్టుగ గ్రామంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పూడి నేతాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇందు,యర్ర శ్యామ్,చుక్క జగన్నా యకులు, పూడి లోకనాథం,పొల్లాయి మన్మధ రావు, గృహ సారధులు,సచివాలయ కన్వీనర్లులు తదితరులు పాల్గొన్నారు.

19న జిల్లాకు సీఎం జగన్

భావనపాడు పోర్టుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19 న జిల్లాల్లో పర్యటించనున్నారు. జిల్లా నిర్మించనున్న భావన పాడు పోర్టుకు 19న శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు. పోర్టు శంకుస్థాపనతో పాటు గొట్టా బ్యారేజి వద్ద నిర్మించనున్న వంశధార ఎత్తిపోతల పథకంతోపాటు బలసలరేవు వంతెన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజులు తెలిపారు. శనివారం జెడ్పీ సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాల మీద స్పష్టత ఇచ్చారు. దీనితో జిల్లా యంత్రాంగం సీఎం పర్యటన ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బల్లిపుట్టుగ గ్రామంలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందినట్లు ఫిర్యాదు అందిందని ఎస్ఐ కె. రాము తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన బచ్చల శేఖర్ (39)కు సీమూరు గ్రామానికి చెందిన బచ్చల పుష్పలతతో 13 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి తొమ్మిది సంవత్సరాల దీక్షిత అనే కుమారుడు, ఏడు సంవత్సరాల వయసు గల వైష్ణవి అనే కుమార్తె కలరు. భార్యాభర్తలు ఇరువురు కూలి పనులు చేసుకుంటూ కుటుంబ పోషణ సాగించేవారు. కొన్నేళ్ల క్రితం విశాఖపట్నంలో కూలి పనులు చేసేందుకు పనుల్లో చేరి శేఖర్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో అప్పుడప్పుడు గ్రామానికి వచ్చి వెళు తూ ఉండేవాడు. ఈనెల నాలుగవ తేదీన వైజాగ్ నుండి గ్రామానికి చేరుకున్న శేఖర్ ప్రతిరోజు రెండు పూటలా మద్యం సేవిస్తూ ఉండేవాడని కనీసం భోజనం లేకుండా మద్యం సేవించి సంచరిస్తూ ఉండేవాడని భార్య పుష్పలత తెలిపింది. శుక్రవారం (7వ తేదీ) రాత్రి ఎనిమిదిన్నర గంటల వరకు ఇంటివద్ద ఉండి తరువాత ఇంటి నుండి బయటికి వెళ్లిపోయి రాత్రి ఇంటికి చేరుకోలేదని వివరించింది. శనివారం ఉదయం చిన్న బల్లి పుట్టుగ గ్రామం నుండి ఎలమంచి పుట్టుగ గ్రామానికి వెళ్లే రహదారిలో మట్టి రోడ్డుపై మృతిచెందినట్లు స్థానికులు గుర్తించి తనకు సమాచారం అందజేశారని, విషయాన్ని తెలుసుకున్న వెంటనే బంధువులతో కలసి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతిచెంది ఉన్నట్లు గుర్తించామని పుష్పలత వివరించింది. తన భర్త మృతి వెనుక ఏదో బలమైన కారణం ఉండవచ్చునని అనుమానం వున్నట్లు కవిటి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులో పేర్కొంది. మృతిని భార్య పుష్పలత ఫిర్యాదు తో ఎస్ఐ రాము తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సామూహికంగా ద్రవ జీవామృతం తయారీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలం నిమ్మ తొర్లాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత సామూహికంగా చెరుకు పంటకు 1000 లీటర్ల ద్రవ జీవామృతాన్ని తయారు చేయించారు. ఈ జీవామృతం చెరుకు పంటలో ప్రతి వారం రోజులకు ఒకసారి 200 లీటర్లు చొప్పున వేసుకుంటే నేల సారవంతంగా మారి పంటకు అవసరమైన పోషకాలు అన్నీ కూడా లభిస్తాయని వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి రావు తెలిపారు. ఎటువంటి ఎరువులు అవసరం లేకుండా కేవలం ప్రకృతి సాగులో జీవామృతం ఉపయోగించి చెరుకును చాలా సులువుగా పండించవచ్చునని, మా గ్రామంలో రైతులు ప్రకృతి సేద్యంలో చెరుకు పంటను ఎంతో ఆసక్తితో సాగు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి మల్లేష్, తిరుపతిరావు కృష్ణవేణి, లక్ష్మి, జానకిరామ్ హాజరయ్యారు.

యువతి అదృశ్యం

విశాలాంధ్ర-టెక్కలి : మండలం అక్కుపు వీధికి చెందిన గుంటముక్కల ప్రత్యూషా సాయంత్రం నుండి కనపడుటలేదని యువతి తల్లి కల్యాణి టెక్కలి పోలీస్‌స్టేషన్‌కి వచ్చి శనివారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని టెక్కలి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. తల్లిదండ్రులు కళ్యాణి, తారకేశ్వరరావుల కుమార్తె ప్రత్యూషను వెతికి పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌కు గురై సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ మృతి



ఫైల్ ఫోటో

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బెజ్జి పుట్టుగ గ్రామ సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ శివంగి వాసు (29) విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం విధి నిర్వహణలో భాగంగా పీకే పాలెం గ్రామంలో విద్యుత్ మరమ్మతులు చేపట్టి న క్రమంలో విద్యుత్ షాక్ కి గురయ్యాడు. వెంటనే స్థానికులు స్పందించి కవిటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వాసు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కపాసు కుద్ది గ్రామానికి చెందిన మృతుడు శివాంగి వాసు కి తల్లిదండ్రులు లచ్చయ్య , రాములమ్మ , తమ్ముడు బాలకృష్ణ కలరు. మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది.

భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడేనా..?

- రూ.3 కోట్ల స్థలం కబ్జాకు యత్నం
- లబోదిబోమంటున్న బాధితులు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గలో భూ ఆక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వీరిని నివారించే వారు లేకపోవడంతో అధికార, ప్రతిపక్ష నాయకులు కలిసి హద్దులు మీరి భూ కబ్జాలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. భూ కబ్జాలపై రెవిన్యూ యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పలాస ఆర్టీసి డిపో ఎదురుగా పురుషోత్తపురం రెవిన్యూ పరిధిలో సుమారు 3 కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని ఆక్రమించేందుకు తెర వెనుక నుంచి ఇరు పార్టీలకు చెందిన నాయకుల అండదండలు పుష్కలంగా అందిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. పలాస వైశ్య కులానికి చెందిన వ్యక్తులు తాము ప్రైవేటు వ్యక్తుల వద్ద జిరాయితీ స్థలంను కొనుగోలు చేశామని చెబుతుంటే మరికొంత మంది వ్యక్తులు నకిలీ దృవపత్రాల (పట్టాలు) సృషించి ఆ స్థలంపై తమకు హక్కు ఉందని చెబుతుండడం పట్ల గందరగోళం నెలకొంది. వాస్తవానికి ఆ స్థలం కొంత జిరాయితీ స్థలం ఉండగా మరి కొంత స్థలం ప్రభుత్వ కాలువ ఆక్రమణకు గురైంది. పలాస ఆర్టీసి కాంప్లెక్సు ఎదురుగా పురుషోత్తపురం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబరు 60/1లో సుమారు 20 సెంట్లు జిరాయితీ స్థలంతో పాటు ప్రభుత్వ కాలువ స్థలం ఉంది. దీనిని పలాసకు చెందిన నిచ్చెర్ల అప్పలస్వామి, మల్లా లక్ష్మీబాయి 1979లో కొనుగోలు చేశారు. వీరి వద్ద అదే ఏడాది పలాసకు చెందిన కొంచాడ జయలక్ష్మీ, కొంచాడ విశ్వనాథం కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అయితే మరో వైపు పలాసకు చెందిన ఇప్పిలి సరస్వతి, టి.కృష్ణారావులు ప్రభుత్వ కాలువ స్థలంకు నకిలీ దృవపత్రాలు (పట్టాలు) సృష్టించి ఈ స్థలం తమ ఆధీనంలో ఉందని ఎప్పటికప్పుడు స్థలం వద్దకు చేరుకొని గొడవ పడుతున్నారు. దీంతో 1996లో కొంచాడ జయలక్ష్మీ, కొంచాడ విశ్వనాథం ఆ స్థలంపై పలాస, సోంపేట కోర్టును ఆశ్రయించగా కోర్టు జిరాయితీ స్థలమని తీర్పు చెప్పిందని బాధితులు చెబుతున్నారు. దీనిపై ఇప్పిలి సరస్వతి, టి.కృష్ణారావు కోర్టును ఆశ్రయించగా ఆ సమయంలో పలాస, సోంపేట కోర్టు మరలా జిరాయితీ స్థలమని తీర్పు చెప్పిందని బాధితులు తెలిపారు. ప్రస్తుతం బాధితుల 2023లో హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా కొంతమంది దళితులను స్థలం వద్దకు తెచ్చి ముందు పెట్టి తెర వెనుక నుంచి ఇరు పార్టీల నాయకులు భూ కబ్జాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ ఆ స్థలం జిరాయితీదారులు, మరో వైపు ఆక్రమణదారులు తమ స్థలమంటే తమ స్థలమని గొడవ పడడం గమనార్హం. ఆ స్థలంపై ఇటీవల పలాస మున్సిపాలిటీ కార్యాలయంలో మంత్రి సీదిరి అప్పలరాజు నిర్వహించి రెవిన్యూ దర్బార్లో బాధితులు, ఆ ప్రాంత వాసులు, ఆక్రమణ దారులు ఫిర్యాదు చేయడం కొస మెరుపు. ఈ విషయంపై పలాస తహశీల్దార్ ఎల్.మధుసూధన రావుకు వివరణ కోరగా వివాదస్పద స్థలంపై జరుగుతున్న గొడవ తన దృష్టికి వచ్చిందని సర్వే నెం.60/1, 22/7లో గల జిరాయితీ స్థలం, ప్రభుత్వ కాలువ ప్రక్క ప్రక్కనే ఉండడంతో తరుచు గొడవలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ఆ స్థలాలను సర్వే చేయించి ప్రభుత్వ స్థలం, జిరాయితీ స్థలం ఎంతెంతో ఉందో గుర్తించి రాళ్లు పాతి పెట్టాలని, దిగువ స్థాయి రెవిన్యూ సిబ్బందికి ఆదేశించామని చెప్పారు.

గోటివాడ పంచాయతీలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు : గోటివాడ పంచాయతీ అక్కివలస గ్రామంలో "మా నమ్మకం నువ్వే జగన్" అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ నావిరి పోతయ్య ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొయ్య సింహాచలం, వార్డ్ మెంబర్ నేతింటి కృష్ణ, దామసింహాచలం, గంగు సన్యాసి బగ్గు రామారావు, వాలంటీర్ నేతింటి రమణ, గృహ సారథులు బచ్చు లక్ష్మి, కొల్లేటి రోహిణి తదితరులు పాల్గొన్నారు.

నైజీరియా ముఠా చేతిలో మోసపోయిన డెంటల్ డాక్టర్



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఆన్‌లైన్‌లో ఏర్పడిన పరిచయంతో లక్షల రూపాయలు పోగొట్టుకొని మోసపోయినట్లు గ్రహించి ఓ మహిళ డాక్టర్ పోలీసుల ఆశ్రయం కోరడంతో నైజీరియా ముఠా ఆగడాలు వెలుగు చూసాయి. దీనిపై పోలీసు ఇన్స్పెక్టర్ ఈశ్వర్ చంద్ర ప్రసాద్ శనివారం పాత్రికేయులకు వెల్లడించిన వివరాల మేరకు పట్టణానికి చెందిన దంత వైద్యురాలు తిప్పన సుజాత ఒక మ్యాట్రిమోనియల్ వెబ్ సైట్ లో ఏర్పడిన పరిచయంతో రూ 22 లక్షల 80 వేలు పోగొట్టుకుంది. మ్యాట్రిమోనియల్ సైట్ లో డాక్టర్ గా పరిచయమై పెళ్లి చేసుకుంటానని నమ్మించడంతో అపరిచిత వ్యక్తి తెలిపిన ఎనిమిది బ్యాంక్ అకౌంట్లకు బాధితురాలు సొమ్మును ట్రాన్స్ఫర్ చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు గత ఏడాది ఆగస్టులో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేయడంతో న్యూఢిల్లీ తిలక్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణా పార్క్ సమీపంలో ఉండే కుల్వంత్ సింగ్ అనే వ్యక్తిని గుర్తించారు. మిగిలిన వారు నైజీరియాకు చెందినటువంటి వ్యక్తుల ముఠాగా పోలీసులు గమనించారు. నిందితుల్లో ఒకటైన కుల్వంత్ సింగ్ ను అదుపులోకి తీసుకొని శనివారం రిమాండ్ తరలించడం జరిగిందని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ గోవిందరావుతో కలిసి పోలీస్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఎటువంటి సమాచారం షేర్ చేసుకోవద్దని కోరారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-మందస: ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని పితాతొలి సర్పంచ్ చింతాడ సుధా అన్నారు. శనివారం మండలం పితాతొలి పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించి అనంతరం ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెఎసి కన్వీనరు చింతాడ గణపతి, క్లస్టర్ ఇన్‌చార్జీ బాడ జగన్, సాప రామారావు, సురంగి జానకిరావు, కర్రి శివ, చింతాడ దివాకర్, సాప మీనాక్షి, బమ్మిడి కుమార్‌స్వామి, పొందర కమల, తమ్మినేని పుష్ప, బాడ జనార్ధన పాల్గొన్నారు.

కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 8వ వార్డు నర్సిపురంలో బడగల బల్లయ్య ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పలాసలో : మండలం బ్రాహ్మణతర్లా గ్రామంలో శనివారం జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పైల చిట్టి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలను అదుకునేందుకు అనేక పథకాలను అమలు చేస్తుందని, వీటిద్వారా వారు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాడాన పుష్ప, ఎంపిటిసి తుంగాన రమణమ్మ, దువ్వాడ రవి, జి.మోహన్, దంతం వైకుంఠరావు, కె.గంగాధరరావు, పి.తారక, పి.గాంధీ, ఎ.రామారావు, విశ్వనాద్ పాడిలతోపాటు పంచాయతీ పాలక వర్గ సభ్యులు, వైసీపీ నాయకులు, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మత్తుతో జీవితం చిత్తు

- అలవాటు మానుకోకపోతే.. జీవితం అంధకారమే..
- డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ ఎం మహేంద్ర
- డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నగరంలో భారీ ర్యాలీ, మానవహారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : మాదక ద్రవ్యాలు యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయని, ఈ జాడ్యం ప్రైవేట్ పాఠశాలలు, స్కూళ్లకు సైతం పాకడం ఆందోళన కలిగిస్తోందని శ్రీకాకుళం డీఎస్పీ ఎం మహేంద్ర అన్నారు. నగరంలోని ఉమెన్స్ కళాశాలలో జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రోటరీ క్లబ్, ఇండియన్ పెడియాట్రిక్స్ అస్సోసియేషన్ శ్రీకాకుళం సంయుక్తంగా మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. ముందుగా డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ చాపకింద నీరులా వ్యాపిస్తున్న డ్రగ్స్ మాఫియాపై ఇప్పటికైనా ఉక్కుపాదం మోపకపోతే.. యువత భవిష్యత్తు అంధకారం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు.. చివరికి బానిసగా మార్చుకుంటుందని తెలిపారు. డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడడం లేదని వివరించారు. స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి.. చివరికి ఆత్మహత్యలకు కూడా దారితీయోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారని వివరించారు. ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్‌జీవీ ప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడ్డవారు మొదట్లో స్టైల్ కోసం తీసుకునే వారే ఉంటున్నారని, ఆ తరువాత అప్పుడప్పుడు దానిని టేస్ట్ చేస్తూ.. నెమ్మదిగా అలవాటు చేసుకుంటున్నారని చెప్పారు. ఇందులో కొందరు మధ్యలోనే మానుకొని బయటపడుతున్నా. మరికొందరు మాత్రం మత్తు ఊబిలో చిక్కి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. జేసీఐ అధ్యక్షులు డాక్టర్ కూర్మాన వినోద్, చిన్నపిల్లల వైద్యనిపుణులు ధర్మాన లక్ష్మీనారాయణ, కొంచాడ సోమేశ్వరరావులు మాట్లాడుతూ యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలవుతూ వారి కుటుంబాలకు తీరని క్షోభకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా 20 నుంచి 35 ఏళ్ల లోపు యువత ఈ మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇప్పుడు యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతోందని చెప్పారు. దీనివల్ల వీరికి తాత్కాలిక ఆనందం కలుగుతున్నా... వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోడానికి ఉపయోగపడుతున్నా...అది ఇంటిని, ఒంటిని, కుటుంబాన్ని ధ్వంసం చేస్తుందన్నారు. నిజానికి ఇది ఒక వ్యసనం కింద మారనంత వరకూ ఇందులోంచి బైట పడడం అంత కష్టమేమీ కాదని వివరించారు. డ్రగ్స్ బారిన పడిన వారిని వాటి నుంచి బయటకు తీసుకొచ్చేందుకు వైద్యులు, కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు అందరూ కలసి సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, విజయ్ నర్సింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ఉమెన్స్ కళాశాల నుంచి సూర్యమహల్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేసి ప్లకార్డులతో డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ఎల్ ఓ అడ్వైజర్ గీతా శ్రీకాంత్, ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాములు, మంత్రి వెంకటస్వామి, జెసీఐ ప్రతినిధులు సంతోష్ దూసి, వెంకట సతీష్, ప్రవీణ్ , వడ్లపాటి శిరీష, బగాది వెంకట్, మీనా కుమారి, డా వైద్యులు మందుల మోహన్ రావు, డాక్టర విజయ్ కుమార్, ఐ శిరీష, నరేష్, ఈశ్వర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతీ సంఘానికి అంతర్గత ఆడిట్ తప్పనిసరి : ఏపీఎం

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలంలో గల అన్ని గ్రామ సంఘాలకు మరియు స్వయం శక్తి సంఘాలకు కూడా అంతర్గత ఆడిట్ తప్పనిసరిగా చేయించు కోవాలని వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు సూచిం చారు. శుక్రవారం మండల మహిళా సమా ఖ్య కార్యాలయంలో సిబ్బంది సమీక్ష సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. గత ఏడాది పనితీరు ఆధారంగా, ప్రగతిలో వెనుకబడిన సిబ్బందికి పుస్తక నిర్వహణ తదితర అంశా లపై అదనపు శిక్షణ అవస రమని తెలిపారు. గ్రామస్థాయి లో కొంతమంది సిబ్బంది పని తీరును మెరుగు పరుచు కోక పోతే, పర్య వసానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించా రు. ప్రతి గ్రామ సంఘం వార్షిక ఆడిట్ ను చార్టర్డ్ అకౌంటెంట్ వారిచే చేయించుకొని, జిల్లా సహకార అధికారి వారికి సకాలంలో రిటర్న్స్ సమర్పించవలసి ఉన్నందున అందరూ అన్ని రకాల పుస్తకాలను ఆడిట్ చేయించుకోవడానికి సిద్ధపరుచుకోవాలని తెలిపారు. లీగల్ కంప్లైంట్స్ ఏ.పి.ఎం. హరికృష్ణ గ్రామ సంఘాల పుస్తకాలను వెరిఫైచేసి తగు సూచనలు చేశారు. గ్రామ సంఘాలతో పాటు ,స్వయం శక్తి సంఘాలకు కూడా కమ్యూనిటీ ఆడిట్ రిసోర్స్ పర్సన్స్ తో వెరిఫై చేయించుకొని తగు రిపోర్టులను తయారు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.వో.ఏ. ల తో పాటు మండల సమాఖ్య ప్రతినిధులు, అకౌంటెంట్ కళ్యాణి ,క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రావు, రమణ ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వరరావుకు పితృవియోగం

విశాలాంధ్ర-ఆమదాలవలస : సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురుగుపల్లి రాజేశ్వరరావు తండ్రి స్వామి బాబు యూట్యూబ్(98) శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. బుధవారం వారి స్వగ్రామం వాల్తేరు, సంతకవిటి మండలంలో దహన సంస్కారాలు నిర్వహించారు. గురుగుబెల్లి స్వామి బాబు స్వతహాగా బలసల రేవు ఉద్యమంలో పాల్గొన్నారు. సుమారు 795 రోజులు జరిగిన పోరాటంలో స్వామి బాబుది ప్రధాని భూమిక. ఈయన మృతి పై పలువురు నాయకులు సంతాపం తెలిపారు. ఈయన మృతికి సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్ మూర్తి, చాపల సుందర్‌లాల్ లండ వెంకట్రావు, సనపల నర్సింహులు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

పండుగలకు విరాళాలు అందజేత

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం కేంద్రంలో కొలువైయున్న పాతపట్నం ప్రజల ఇలవేల్పు శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి పెద్ద పండుగలు మే నెల 21 నుండి మే 30 వరకు 9 రోజుల పాటు ఘనంగా అంగరంగ వైభోగంగా నిర్వహించ నున్నారు ఈ సందర్భంగా శ్రీ నీలమణి దుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకొని గ్రామంలో ఉన్న, వ్యాపారస్తులు, నర్సింగ్ హోం యజమానులు, మెడికల్ స్టోర్ యజమానులు వద్దకు వెళ్లి అమ్మవారి పండగల సందర్భంగా చందాలను కలెక్ట్ చేయటం జరుగుతున్నది, ఈసందర్భంగా కనకదుర్గ నర్సింగ్ హోమ్ డాక్టర్ వేణుగోపాలరావు రూ.40 వేలు అందజేశారు శాసపురి ఉమామహేశ్వరరావు రూ.50 వేలు, (శ్రీనివాస మెడికల్ స్టోర్ మెయిన్ రోడ్ పాతపట్నం) నల్లి రాజారావు మాస్టార్ (సప్తగిరి కళ్యాణ మండపం) రూ.50 వేలు, లింగాల మధు బాబు రూ.25వేలు, కలివరపు వెంకటరమణ (పతాంజలి డిపార్ట్మెంట్ స్టోర్ పాతపట్నం) రూ.50 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ సిర్ల జోగారావు, శ్రీ నీలమణి దుర్గ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ సినిమా దర్శకునికి ఎమ్మెల్యే సన్మానం

విశాలాంధ్ర-కవిటి: ఉద్దాన ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్‌జిఎఫ్ చిత్రం ద్వారా తెరపైకి ఎక్కించి పలువురు మన్ననలను అందుకుంటున్న ఎస్‌జిఎఫ్ చిత్ర దర్శకుడు మజ్జి పురుషోత్తంకు స్థానిక ఎమ్మెల్యే బెందాలం అశోక్ శనివారం ఘనంగా సత్కరించారు. ఈ మేరకు రామయ్యపుట్టుగ ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం వద్ద ఎస్‌జిఎఫ్ చిత్ర దర్శకుడు మజ్జి పురుషోత్తంకు శాలువాతో సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ సినిమా ఉద్దానం ప్రాంతానికి, మన సిక్కోలు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సమాజానికి ఉపయోగపడే సినిమాలు చెయ్యాలని చిత్ర దర్శకుడు పురుషోత్తం ఎమ్మెల్యే అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో కవిటి మండలం మాజీ జెడ్పీటీసీ రమేష్,ఇచ్చాపురం మండలం మాజీ ఎంపీపీ దక్కత డిల్లీరావు, మాజీ మార్కెట్ చైర్మన్ సాడి సహదేవ్ రెడ్డి, పద్మనాభం, ప్రగడ మణి బాబు, నరేంద్ర, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఎస్ జి ఎఫ్ చిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

మరలా సీఎం జగనే...

ఎమ్మెల్యే రెడ్డి శాంతి జోస్యం

విశాలాంధ్ర-హిరమండలం : మరలా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డే నని పాతపట్నం నియోజకవర్గశాసన సభ్యులు రెడ్డి శాంతి అన్నారు. శనివారం సాయింత్రం 7 గంటలకు మండలకేంద్ర మైన హిరమండలం మేజర్ పంచాయతీలోని మార్కెట్ వీధిలో ఎమ్మెల్యే శాంతి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గడప గడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి ఇంటిఇంటికి వెళ్లి సీఎం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందిస్తూన్నారని ఇలాంటి పాలన మళ్ళీ మళ్ళీ కావాలని పిలుపు నిచ్చారు. సెల్ ఫోన్ లకు, ఇళ్లకు జగనన్న స్టిక్కర్ లను అంటించి సీఎం కు ఫోన్ చేసి సందేశం విన్నారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్యే, సచివాలయకన్వీనర్ లు బూర శ్రీనివాస్, పుల్లా రమణ, వార్డు మెంబెర్ లు కె బూలోక, తోనింగ్ తావుడు, పుప్పాల మురళి, గ్రామ వాలంటీర్లు, రదసరదులు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లేడు ద్రావణంతో ఎన్నో ప్రయోజనాలు

విశాలాంధ్ర-సోంపేట : ప్రకృతి వ్యవసాయంలో జిల్లేడు ద్రావణం ఉపయోగించడం వలన పంటలకు అధిక నత్రజని అందిస్తుందని, ఈ జిల్లేడు ద్రావణం ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ బి.సత్యన్నారాయణ మండల యాంకర్ ఎస్.కుమారి రైతులకు తెలిపారు. ఈమేరకు శనివారం బేసి రామచంద్రాపురం గ్రామంలో మహిళా సంఘ సభ్యులతో సామూహికంగా గ్రామసర్పంచ్ బుద్దాన రోహిణి, శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ నిర్వహించి డిపిఎం, ఆర్‌డిఓ, ఈవీసీ ఆదేశాలమేరకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ సామూహికంగా జిల్లేడు ద్రావణం తయారీ చేయడం వలన పంటలలో అధిక దిగుబడిని సాధించవచ్చునని అన్నారు. జిల్లేడు ద్రావణం వలన పంటకు నత్రజని పోషకాలను మొక్కలకు అందిస్తుందని, రసాయనిక పురుగుమందులు, ఎరువులు వాడటం వలన వాతావరణం, నీరు, నేల కలుషితంగా మారుతాయని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించడం వలన మానవులు ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. ఈ జిల్లేడు కషాయం ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ. ధనలక్ష్మి, ఐసిఆర్‌పి నీలవేణి, సంధ్య, గీత, చింతామణి, సుజాత, జయమ్మ, ధర్మారావు, వీరయ్య, సుబ్రహ్మణ్యం, భానుజీ, జగదీశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

నారాయణపురం కాలువ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - ఎచ్చర్ల: నారాయణపురం కుడి కాలువ ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను శనివారం చీపురుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి రైతులు కోరారు. నిధులతో చేపట్టిన ఈ పనులు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తిచేసి ఆయకట్టదారులను ఆదుకోవాలని అన్నారు. ఎచ్చెర్ల మండలంలోని శివారు గ్రామాలకు సాగునీరు అందడం ఇబ్బందిగా ఉందని వివరించారు. అలాగే ధర్మవరంలోని మునియాం చెరువు, భగవాన్ చెరువు, దాలబంద కొనుకువాని, గొలగబంద చెరువుల మధుములను ఎంపీ ల్యాడ్ తోబాగు చేయాలని కోరారు. ఎంపీ ని కలిసిన వారిలో మండల వ్యవసాయ సలహా బోర్డు సభ్యుడు అల్లు సూర్యనారాయణ, అరసవల్లి రామారావు ఉన్నారు.

తీర ప్రాంత గ్రామాల్లో నెమలిల సంచారం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని పుక్కల్ల పాలెం,జాలారి పాలెం తదితర సముద్ర తీర ప్రాంతాల గ్రామాల్లో ఇటీవల కాలంలో నెమలి లు సంచరించటం స్థానికులు గుర్తించారు. ఈ మేరకు శనివారం వేకువజాములో పుక్కల్ల పాలెం సముద్ర తీరంలో ఉన్న సరుగుడు తోటల్లో నెమలిలు గుంపుగా సంచరించటం స్థానికుల కంటపడింది ఈ దృశ్యాన్ని చరవాణిలో వీడియో తీశారు. కనుమరుగవుతున్న భారతీయ జాతీయ పక్షి నెమలికి ఈ ప్రాంతంలో సంచరించటం ఆనందంగా ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.నెమలి లు వేటగాళ్ల బారిన పడకుండా తీర ప్రాంత గ్రామాలలో అటవీ శాఖ సిబ్బంది అవగాహన కల్పించి నెమలి లకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

మానవాళి రక్షణకై యేసు

రాష్ట్ర మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస : మానవాళి రక్షణ కోరకు ఏసు శిలువపై బలయోగమయ్యారని, ఏసు ప్రాణత్యాగం చేసిన రోజు శకం రెండుగా చీలిపోయిందని, అప్పటి నుంచి చరిత్ర క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంగా మారిందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం కాశీబుగ్గ పెట్రోల్ బంక్ వద్ద నుంచి క్రైస్తవ సోదరులు డాక్టర్ జోషప్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమత సమ్మేళనంగా ఉన్న పలాస నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని, ప్రభువును నమ్ముకున్న అందరికి మంచి జరగాలని, దేవదేవుని ఆశీస్సులు అందరిపైన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, పలాస ప్రభుత్వాసుపత్రి కమిటీ చైర్మన్ భవానీశంకర్, ఇరిగేషన్ డైరెక్టర్ సవర జగన్నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై సర్వే

విశాలాంధ్ర-జలుమూరు : ఫ్యామిలీ డాక్టర్ అందించే వైద్య సేవలు దీర్ఘకాలిక వ్యాధుల సర్వే ద్వారా గుర్తించబడిన బిపి, షుగర్ గుండె జబ్బులు క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు చికిత్స రెగ్యులర్ అందించి నివారణకు వైద్యసేవలు అందిస్తారని టెక్కలిపాడు ఎఫ్‌పీసీ ప్రొగ్రాం జలుమూరు పీహెచ్‌సీలో జరిగింది. ఈ కార్యక్రమానికి డా. సి వంశీ హాజై తెలియజేశారు. ఫ్యామిలీ డాక్టర్ అంగన్ వాడి కేంద్రాల సందర్శన ద్వారా పౌష్టిక ఆహారం లోపం ఉన్న చిన్నారులు మరియు రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను, బాలింతలను గుర్తించి వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. స్కూల్లలో విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ, శానిటేషన్, ఆరోగ్యం మీద అవగాహన కల్పించే కార్యక్రమాలను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు ఉన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాలు మండలంలో పలుచోట్ల శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా నరసాపురం పంచాయతీలో మండల సచివాలయాల కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు మోడీ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే గోవిందాపురం పంచాయతీలో సర్పంచ్ వెయ్యి రామిరెడ్డి, వైకాపా యువ నాయకులు రెయ్యి ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మానవాళి పాప,శాప విమోచనానికి రేపు మళ్లీ సజీవుడై యేసు రానున్న నేపథ్యంలో శనివారం నగరంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని చర్చి ఫాస్టర్లు, క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ రన్ ఫర్ జీసెస్ కార్యక్రమంను దైవశక్తి ప్రార్ధనా మందిరరం రెవరెండ్ డాక్టర్ కృపానందం స్థానిక సీడబ్ల్యూసీ చర్చి నుంచి దైవప్రార్ధనతో ప్రారంబించారు. సూర్యమహల్ కూడలి మీదుగా పొట్టి శ్రీరాములు జంక్షన్, అలాగే ఏడు రోడ్ల కూడలి, డే అండ్ నైట్ జంక్షన్, కీస్టోన్ చర్చి వరకు కొనసాగించి అక్కడ ముగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు బాప్టిస్టు మందిరం రెవరెండ్ డాక్టర్ జాకబ్ అధికారి మాట్లాడుతూ సృష్టిలో యేసు ప్రభువు సర్వ మానవాళిని రక్షించేందుకు సమాది నుంచి మరణాన్ని జయించి మానవుల పాప, శాపాల నుంచి విమోచన కల్పించేందుకు వచ్చారని తెలిపారు. అలాగే నిన్నటి రోజు శుభ శుక్రవారంగా నిర్వహించుకున్నామని, రేపటివేళ సజీవుడై యేసు రానున్న నేపథ్యంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని నగరంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జాన్ జీవన్, పలు చర్చిల ఫాస్టర్లు, క్రైస్తవ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె జన్మదినోత్సవం సందర్భంగా సర్పంచ్ అన్నదానం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు కుమార్తె మోక్షిత జన్మదినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు టెక్కలి అభయ సంఘం ఆధ్వర్యంలో 60 మంది అన్నార్తులకు ఆహార పొట్లాలను అందించినట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో అన్నదాన కార్యక్రమాలు అరుదుగా ఉంటాయని, అటువంటి పరిస్థితుల్లో మరువాడ పంచాయతీ సర్పంచ్, సామాజిక కార్యకర్త, విద్యా కమిటీ చైర్మన్ సూరాడ ధనలక్ష్మి దాసురాజులు సుమారు 60 మంది అన్నార్తులకు అన్నదానం చేయడం ఎంతో అభినందనియమం అభయ సేవా సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు, అభయ సంఘం ప్రతినిధులు, మరువాడ గ్రామ గ్రామస్తులు గంట వల్లభ రావు తదితరులు ఉన్నారు.

రెండు రోజులుగా అంధకారం

విశాలాంధ్ర-ఇచ్చాపురం : పట్టణంలో గొల్ల వీధి ప్రాంతంలో విద్యుత్ సరఫరా మెరుగుపరచడం కోసం విద్యుత్ శాఖ చేపడుతున్న చర్యలతో ఆ చుట్టుపక్కల ప్రాంతాలు గత రెండు రోజులుగా అంధకారంలో అలమటిస్తున్నాయి. ముందు శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ మరమత్ పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని స్థానిక ఏ.ఈ ప్రకటించి దాని శనివారం కూడా కొనసాగించారు. అయితే రెండు రోజులుగా రాత్రి 8 గంటల ప్రాంతం వరకు ఏమాత్రం వెలుగు లేకుండా ప్రజలు చీకట్లో మగ్గిపోతున్నారు. పట్టణంలో మిగతా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉంటున్నప్పటికీ రైల్వే స్టేషన్ రోడ్డు, ఫకీరు పేట, చిన్నదేవర వీధి, పెద్ద దేవర వీధి తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిచిపోతుంది. దాంతో ఆయా ప్రాంతాల ప్రజలు విసుగుచెంది విద్యుత్ శాఖ తీరు పట్ల తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ప్రకటనకి పనితీరుకు పొంతన లేకుండా పోతుండటం, మరోపక్క వేసవి తీవ్రత వల్ల ఉక్క పోతతో ఇళ్ళల్లో ఉండలేక చిన్నారులు వృద్ధులు అవస్థలు పడుతున్నారు. చిరు వ్యాపారులు, ఇతర వృత్తిదారుల వ్యవహారాలు స్తంభించి పోతున్నాయి. కాగా శనివారం సాయంత్రం మరొకసారి ఆదివారం కూడా పైన పేర్కొన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ప్రకటించడం తో ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు మైంటేనన్స్ పనులు చేపట్టాల్సిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యం గా వ్యవహరించి అకస్మాత్తుగా ఒక ప్రాంతం కోసం మూడేసి రోజుల పాటు పొరుగు ప్రాంతాల ప్రజలకు అసౌకర్యం కలిగించటం భావ్యం కాదని స్థానికులు అంటున్నారు. ఇప్పుడు జరుపుతున్న హెచ్‌డి లైన్ మార్పుల పనులు ఇన్నాళ్లు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నిస్తున్నారు. ప్రాంతాల వారీగా రోజుకు కొంత సమయం కేటాయించి పనులు చేస్తే ఇంత అవస్థ ఉండేది కాదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేదలకు మూడు పూటలా భోజన సౌకర్యం

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి కి చెందిన కటిక నిరుపేద వంకాయల పురుషోత్తం కు ఇచ్చాపురం నియోజకవర్గ జనసేన నాయకులు లొల్ల రాజేష్ అండగా నిలచి నెల రోజులపాటు మూడుపూటల భోజనం చేసేందుకు భోజన సౌకర్యం కల్పించారు. వివరాల్లోకి వెళితే గతంలో కవిటి సినిమా హాల్ల లో కొత్త సినిమా విడుదల సందర్భంగా గ్రామాల్లో వంకాయలు పురుషోత్తం ప్రచారం చేపట్టి అందరికీ కొత్త సినిమా విడుదల గూర్చి మైక్ లో ప్రచారం చేపట్టి వచ్చే ఆదాయంతో జీవనం సాగించేవాడు. గత కొన్నాళ్ల క్రితం అతని భార్య మరణించడం, తరువాత పురుషోత్తం ఆరోగ్య పరిస్థితి బాగా క్షమించి ప్రస్తుతం నడవడానికి ఇబ్బంది పడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఇచ్చాపురం నియోజకవర్గ జనసేన నాయకులు లొల్ల రాజేష్ పురుషోత్తముకు మూడు పూటలా సరైన భోజనం కల్పించేలా ఒక నెల రోజులు సరిపడా నిత్యవసర సరుకులను ఒక హొటల్ యజమానికి అందజేశారు. మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు పురుషోత్తముకు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని లొల్ల రాజేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పండి పృథ్వి, కాళీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్

విశాలాంధ్ర-పొందూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అనుభవరాహిత్యంతో అప్పుల ఊబిలోఅందకారంలోకి కూరుకుపోయిన రాష్ట్రానికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తోనే భవిష్యత్తు ఉంటుందని టిడిపి జిల్లా అధ్యక్షుడు కూ రవికుమార్ అన్నారు. పొందూరు మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన టీడీపీ సానుభూతుపరులు కుటుంబాలను శనివారం ఆయన పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేశారని ఇంటింటికీ స్టిక్కర్లు అంటిస్తున్నారని, జగనన్న భవిష్యత్తు కాదని, అంధకారం అని ప్రజలు అంటున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని పేర్కొన్నారు. అనంతరం లోలుగులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టం వాటిల్లిన బాదితుడు పొట్నూరు సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈయనతో పాటు తెలుగు యువత ప్రధానకార్యదర్శిబలగశంకరభాస్కరరావు, టిడిపి నాయకులు లోలుగు కామరాజులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పాతపట్నం : కేంద్రం పంచాయితీ కార్యాలయం ఎదురుగా విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయ కులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ప్రయాణి కులకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ చలివేంద్రంలో స్వచ్ఛమైన త్రాగు నీరు ఏర్పాటు చేశామని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, లింగాల వెంకట కృష్ణారావు, మామిడి చిన్నబాబు, తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారి ఆపరేషన్ కోసం దాతల చేయూత

విశాలాంధ్ర-కంచిలి: మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ యోగేంద్ర అనే ఐదేళ్ల బాబు క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో అతడి ఆపరేషన్ కోసం తల్లిదండ్రులు చేయూత అందించే వ్యక్తుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు శనివారం బాలుడి కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నగదు తో పాటు కుటుంబానికి ఒక నెల రోజులకు సరిపడే ని త్యావసర సరుకులను అందించారు. అలాగే కంచిలి జడ్పీ ఉన్నత పాఠశాల కు చెందిన 1995- 96 బ్యాచ్ విద్యార్థులు బాలుడు చికిత్స కోసం లక్ష 3,500 రూపాయలను అతని తల్లిదండ్రులకు అందజేశారు. బాలుడి ఆపరేషన్ కోసం సహకారం అందిస్తున్న దాతలకు బాలుడు తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.